క్లుప్తంగా

పంటల నమోదు తప్పనిసరి

ఆమనగల్లు: తలకొండపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రేణుకా చక్రవర్తిని ఓ ప్రకటనలో మంగళవారం కోరారు. పంటల నమోదు ఆధారంగా ప్రభుత్వ పథకాలు, రాయితీలు అందుతాయని చెప్పారు. రైతులు తమ ఆధార్‌కార్డు, భూమి కార్డు పత్రాలు, వేసిన పంటల వివరాలతో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

బాలుడికి పరామర్శ

కడ్తాల్: మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన జోగు శేఖర్–స్నేహ దంపతుల పదహారు నెలల కుమారుడు శ్రవణ్ ఇటీవల ఆడుకుంటూ ప్రమాదవశాత్తు భవనం మొదటి అంతస్తు నుంచి జారి పడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు మంగళవారం బాలుడిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను అడిగి బాలుడి పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2 లక్షల ఎల్‌ఓసీని తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జోగు వీరయ్య తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత



బాధితులకు ఆర్థికసాయం చేస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: మండల పరిధిలో ఇటీవల మృతి చెందిన పలు బాధిత కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కొండ్రిగానిబోడ్‌తండాలో మృతి చెందిన బీమ్లీ కుటుంబాన్ని పరామర్శించి, ట్రస్ట్ తరఫున రూ.5 వేలతో పాటు, మాజీ ఉప సర్పంచ్ శ్రీనునాయక్ రూ.10వేలు సాయం అందజేశారు. అనంతరం సాలార్‌పూర్ గ్రామంలో మృతి చెందిన జంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు, లక్కి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ట్రస్ట్ ఆధ్వర్యంలో దశరథ్‌నాయక్ ఆర్థికసాయం అందించారు.

రాణి రుద్రమదేవికి సత్కారం



రాణి రుద్రమదేవిని సత్కరించిన ఆచారి, నాయకులు

ఆమనగల్లు: బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవిని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి సత్కరించారు. ఆమనగల్లు పట్టణంలోని బీజేపీ కార్యాలయాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాణి రుద్రమదేవిని ఆచారి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రంరెడ్డి, పార్టీ కౌన్సిల్ సభ్యుడు లక్ష్మణ్, నాయకులు నర్సింహ, శ్రీకాంత్‌సింగ్, రవిరాథోడ్, మహేశ్, లక్ష్యానాయక్ తదితరులు ఉన్నారు.

టౌన్‌ప్లానింగ్ అధికారి బదిలీ

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీలో టౌన్‌ప్లానింగ్ అధికారిగా పని చేసిన అబీబ్‌ఉన్నిసాబేగం బదిలీ మంగళవారం అయ్యారు. ఆమె స్థానంలో వరప్రసాద్ బదిలీపై వచ్చారు. బుధవారం ఆదిబట్ల నూతన టీపీఓగా వరప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు సీడీఎంఏ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది.

బాల్యమిత్రుల ఔదార్యం



రజనీకాంత్‌కు నగదు అందిస్తున్న తోటి మిత్రులు

ఆమనగల్లు: రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి ఆపరేషన్ కోసం ఎదురు చూస్తున్న వ్యక్తికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1997–98 బ్యాచ్ పదో తరగతి విద్యార్థి రజనీకాంత్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. విషయం తెలుసుకున్న ఆయన ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ మిత్రులు ఆపరేషన్ నిమిత్తం రూ.32 వేలకు మంగళవారం అందించారు. కార్యక్రమంలో నాటి మిత్రులు దశరథం, ప్రవీణ్, బాబా, రాజు, నర్సింహ, రఘు, దేవీలాల్, విష్ణు, శ్రీను తదితరులు ఉన్నారు.

పేదల గుండెల్లో వైఎస్సార్



మాడ్గుల: బ్రాహ్మణపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి తదితరులు



కడ్తాల్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

దివంగత నేతకు ఘన నివాళి

మాడ్గుల: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని కొత్త బ్రాహ్మణపల్లిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. అనంతరం కేంద్రంలో రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల కేంద్రానికి స్పెషల్ కోట కింద 115 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మండల అధికారులు సమాచారం ఇవ్వక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే కొందరు అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సూదిని రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయిరెడ్డి, దళపతిగౌడ్, మహ్మద్ బాబా, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: పట్టణంలో మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య, మాజీ ఎంపీపీ అనితవిజయ్, నాయకులు శ్రీశైలం, దళపతిగౌడ్, ఖాదర్, కరీం, ప్రసాద్, ఖాదర్, కుమార్‌గౌడ్, సాయి, శ్రీనునాయక్, రహీం, రఫీ, పర్వతాలు, కృష్ణనాయక్ పాల్గొన్నారు.



మంచాల: ఆరుట్లలో..

తలకొండపల్లిలో

తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కిసాన్‌సెల్ కార్యదర్శి మోహన్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి రవీందర్‌యాదవ్, మార్కెట్ డైరెక్టర్ అజీం, నాయకులు కృష్ణ, యాదగిరి, పాండు, నర్సింహ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు చందోజీ, మాజీ ఎంపీటీసీలు వెంకటేశ్, లక్ష్మయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి

తుర్కయంజాల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని తెలుగు జాతి ఎప్పటికి మరిచిపోదని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం తుర్కయంజాల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ నాయకుడు కొత్తకుర్మ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు చిరస్మరణీయం

మంచాల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, మంచాల పీఏసీఎస్ చైర్మన్ వెదిరె హన్మంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లేష్, బాషయ్య పాల్గొన్నారు.



తుర్కయంజాల్: వైఎస్సార్ చిత్రపటం వద్ద..



తలకొండపల్లిలో వైఎస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ఆమనగల్లులో వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గణేశ్ నిమజ్జనాలకు డీజే అనుమతి లేదు



ఆదిబట్ల సీఐ రవికుమార్

ఇబ్రహీంపట్నం రూరల్: గణేశ్ నిమజ్జనాలకు డీజేలకు అనుమతి లేదని ఆదిబట్ల సీఐ రవికుమార్ మరోసారి పేర్కొన్నారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో డీజేలకు అనుమతి లేదన్నారు. శబ్ద కాలుష్యం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైన అనుమతులు లేకుండా డీజేలు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండపాల వద్ద తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ నెల 6వ తేదీలోపు అన్ని విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. గుంపులు గుంపులుగా చెరువుల్లోకి వెళ్లకూడదన్నారు. ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో తుర్కయంజాల్ మసాబ్ చెరువు, సున్నం చెరువు, రావిర్యాల చెరువుల వద్ద భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది, పోలీసుల సహకారంతో నిత్యం నిమజ్జనాలు చేస్తున్నామని పేర్కొన్నారు.

తుది ఓటరు జాబితా విడుదల

ఇబ్రహీంపట్నంలో 31,835 మంది ఓటర్లు

ఇబ్రహీంపట్నం: ఓటర్ల తుది జాబితాను మంగళవారం విడుదల చేశారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల్లోని 144 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 31,835 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 15,780 మంది, మహిళలు 16,053 మంది, ఇద్దరు ఇతరులు ఉన్నారు. స్థానిక ఎంపీడీఓ వెంకటమ్మ, సూపరింటెండెంట్ యెల్లంకి జంగయ్యగౌడ్ మండల పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డు ఫైనల్ లిస్ట్ పబ్లిష్ చేశారు.

గ్రామాల వారీగా ఓటర్లు

మండల పరిధిలోని చర్లపటేల్‌గూడలో 1,892 మంది, దండుమైలారం 4,959, ఎలిమినేడు 3,387, కప్పపహాడ్ 1,844, కర్ణంగూడ 697, ముకునూర్ 1,171, నాగన్‌పల్లి 1,730, నెర్రపల్లి 1052, పోచారం 2,171, పోల్కంపల్లి 3,256, రాయపోల్ 4,956, తుర్కగూడ 1,051, తులేకలాన్ 1,942, ఉప్పరిగూడ 1727 మంది ఓటర్లు ఉన్నారు. మండలంలో అత్యధిక ఓటర్లు దండుమైలారం 4,959 మంది ఉండగా అతి తక్కువ సంఖ్యలో కర్ణంగూడలో ఉన్నారు. పురుషుల కంటే

కడ్తాల్ ఓటర్లు @34,112

కడ్తాల్: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో ఓటరు తుది జాబితాను విడుదల చేశారు. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో మంగళవారం జాబితాను అధికారులు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించారు. వాటి వివరాలను ఎంపీడీవో సుజాత వివరించారు. 24 గ్రామ పంచాయతీల్లో మొత్తం 34,112 ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 17,489, మహిళలు 16,621, ఇతరులు ఇద్దరు ఉన్నట్లు తెలిపారు. మండలంలో జెడ్పీటీసీ స్థానంతో పాటు, 10 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు తెలిపారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు తుది జాబితాను గ్రామ పంచాయతీ కార్యదర్శి అల్లాజీ, పంచాయతీ సిబ్బందితో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



ఓటరు తుదిజాబితాను ప్రదర్శిస్తున్న పంచాయతీ కార్యదర్శి అల్లాజీ

రైతుబజారులో వసతుల కల్పనకు కృషి

చేవెళ్ల: అందుబాటులోకి వచ్చిన రైతుబజారులో మౌలిక వసతుల కల్పనకు మార్కెట్ కమిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బి.రాములు, పాలకవర్గం సభ్యులు అన్నారు. చేవెళ్లలోని రైతు బజారులో మంగళవారం కూరగాయల అమ్మకాలు చేస్తున్న చిరువ్యాపారులతో మాట్లాడి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. వ్యాపారులు షెడ్‌లలో గతంలో ఏర్పాటు చేసిన లైట్లు, వసతులు అన్ని పాడవడంతో మళ్లీ కొత్తగా ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ఏర్పాటు చేయించారు. బాత్‌రూమ్‌లు కూడా ఉపయోగించుకునే విధంగా నీటి వసతిని ఏర్పాటు చేసి శుభ్రం చేసే పనులు చేపట్టారు. వ్యాపారులు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వ్యాపారులకు సూచించారు.

మురుగు పారి.. ముక్కుపుటాలు అదిరి



పోలీస్‌స్టేషన్ సమీపంలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

ఇబ్రహీంపట్నం రూరల్: మురుగునీరు ఏరులై పారుతుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో పాటు ప్రజలు ముక్కుమూసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఆదిబట్ల మున్సిపాలిటీలో టీసీఎస్, పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో రోడ్డు మ్యాన్‌హోల్ పూర్తిగా జామ్ అయింది. దీంతో భూగర్భ డ్రైనేజీల నుంచి పోవాల్సిన నీరు రోడ్డుపై పరుగులు పెడుతుంది. దీంతో ప్రయాణికులు, స్థానికంగే ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఇబ్రహీంపట్నం ఎస్‌ఆర్వోను తరలించొద్దు

ఇబ్రహీంపట్నం: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించొద్దని పట్టణవాసులు మంగళవారం ఆర్డీవో అనంతరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డిలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1961 నుంచి ఇక్కడ ఎస్‌ఆర్వో ఉందని.. ఇప్పుడు మంఖాల్‌కు తరలిస్తామనడం భావ్యం కాదన్నారు. పాత బస్టాండ్ మున్సిపల్ స్థలంలో అసంపూర్తి నిర్మాణంతో నిలిచిపోయిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానికులు కిష్టయ్య, ఎంకయ్య, రాజు, శ్రవణ్‌కుమార్, నాగరాజు, రాజేందర్‌యాదవ్, రవీందర్, మహేశ్, యాదగిరి, రవీందర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఇబ్రహీంపట్నంవాసులు

శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

కొందుర్గు: శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్‌ఐ రవీందర్‌నాయక్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని వినాయక మండపాలను ఆయన సందిర్శంచారు. డాగ్‌స్క్వాడ్‌తో మండపాలు, ఆవరణను తనిఖీ చేయించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సైబరాబాద్ సీపీ అవినాశ్ మొహంతి ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. నిమజ్జనం సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చెరువులు, కుంటల లోపలికి వెళ్లి ప్రాణాలపైకి తెచ్చుకోవద్దని సూచించారు.

కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించండి



పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్: మండల కేంద్రంలోని జేఎన్‌ఎన్ యూఆర్‌ఎం కాలనీలో కొన్ని నెలలుగా నెలకొన్న డ్రైనేజీ సమస్యని పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి హరిసింగ్‌నాయక్, సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహ ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో హైస్కూల్ నుంచి చివరి బస్టాప్ వరకు మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుందన్నారు. నడవడానికి కూడా వీలులేని దుస్థితి ఏర్పడడంతో కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్‌నాయక్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధిని పట్టించుకోని ప్రభుత్వం

మొయినాబాద్: గ్రామీణ రోడ్ల అభివృద్ధిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. మున్సిపాలిటీలోని పెద్దమంగళారం–చందానగర్ రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో బీఆర్‌ఎస్ నాయకులు వరి నాటు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే రోడ్ల అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా రోడ్ల అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. వర్షాల కారణంగా రోడ్లన్నీ గుంతలయమంగా మారి ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి వెంటనే పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రవుఫ్, మాజీ సర్పంచ్‌లు కోట్ల నరోత్తంరెడ్డి, నవీన్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మోర శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. గత పదేళ్లు పాలించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. అనంతరం కాలనీ మహిళలు రేషన్‌షాపు ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, డైరెక్టర్ కరుణాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: మార్కెట్ యార్డులో గణనాథుడి వద్ద..



అబ్దుల్లాపూర్‌మెట్: గౌరెల్లిలోని అంబేడ్కర్ యూత్ వద్ద అన్నప్రసాద వితరణ పూజలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు, సభ్యులు

పూజలందుకుంటున్న గణనాథుడు

వాడవాడలా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మండపాల వద్ద కొలువుదీరిన గణనాథులకు మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల వినాయక నిమజ్జనోత్సవాలు సైతం కొనసాగాయి.



కడ్తాల్: ఫ్రెండ్స్ యూత్ మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న సీఐ గంగాధర్



ఆమనగల్లు: గణనాథుడి పూజలో బీజేపీ నేత ఆచారి, సీఐ జానకీరాంరెడ్డి



తుర్కయంజాల్: కమ్మగూడలో వినాయకుడి పూజలో మహిళలు



కడ్తాల్: అన్నదానం ప్రారంభించిన పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్